



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శుక్రవారం 26 డిసెంబర్ 2025 పేజీలు 8


# సీల్ పడితే దేవుడొచ్చినా ఆపేదేలే...



- మద్యం బాటిల్‌పై సిండికేట్ సీల్
- సీల్ ఉంటే అధికారుల నుంచి గ్రీన్‌సిగ్నల్
- ప్రభుత్వ లక్షానికి తూట్లు పొడుస్తున్న బెల్ట్ షాప్‌లు
- పుస్తెలు అమ్మి అయిన మందు కొనాల్సిందే....
- మామూళ్ళ మత్తులో అధికారులు
- చిన్నాభిన్నమవుతున్న మధ్యతరగతి కుటుంబాలు

**వత్సవాయి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ :** ఆ సీల్ ఉంటే దేవుడే దిగివచ్చినా ఆపేదేలేదంటున్నారు మద్యం సిండికేట్ మెంబర్లు... వత్సవాయి మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్టుషాపుల వ్యాపారం జోరుగా సాగుతోంది. గ్రామాలు, మారుమూల పల్లెలు రాత్రింబవళ్లు మత్తులో మునిగిపోయాయి. పల్లెల్లో బెల్టుషాపుల వ్యాపారం జోరుగా సాగుతోంది. గ్రామాలు, మారుమూల పల్లెలలో రాత్రింబవళ్లు మత్తులో మునిగిపోయాయి. పంచాయతీ మేజర్ పంచాయతీలో పుట్టగొడుగుల్లా బెల్టుషాపులు పుట్టుకొస్తున్నాయి. బెల్టుషాపులు చిన్న గ్రామాలు పెద్ద గ్రామాలు అనే తేడా లేకుండా నిబంధనలను ఉల్లంఘించి మద్యం అమ్మకాలు చేస్తున్నా ఎక్సైజ్ అధికారులు ఈ విషయంలో కన్నెత్తి చూడకుండా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. తాగడానికి ఒక్క బకెట్ నీళ్ళు కూడా లేని గ్రామాలు ఉన్నాయి. కానీ మందు లేని గ్రామం లేదు. చాలా మంది బెల్టు షాపుల్లో మద్యం కొని జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. అప్పులు, తాగుడు కారణంగా కుటుంబాలు వీధుల్లో బతకాల్సి వస్తోంది. గ్రామాల్లో పేరుకు మాత్రమే మిగతా 2లో



తీరప్రాంత అభివృద్ధి అవకాశాలు

# యువతకు అందిస్తాం

- రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర
- తిరుపతి శ్రీనివాసరావు ఫోటోతో పోస్టల్ శాఖ ముద్రించిన పోస్టల్ స్టాంపు ఆవిష్కరణ
- ప్రముఖులకు సేవా రత్న పురస్కారాలు

**కోడూరు, మేజర్ న్యూస్:** తీరప్రాంత అభివృద్ధి అవకాశాలు యువతకు అందిస్తామని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గురువారం సాయంత్రం కోడూరులో ప్రముఖ 2లో..

## గన్నవరంలో

## నేటి నుంచి రీ-సర్వే



8

# ఆంధ్రా ట్యాక్సీలో హాయిహాయిగా విహరిద్దాం..




**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ :** ఆర్థిక వ్యవస్థకు చోదకశక్తి అయిన సేవారంగంలో కీలకమైన పర్యాటకంలో ఎన్టీఆర్ జిల్లాను నెం.1గా నిలిపేందుకు భాగస్వామ్య పక్షాలతో కలిసి టీమ్ ఎన్టీఆర్ కృషిచేయడం జరుగుతోందని.. ఈ క్రమంలో కొత్తగా ఆంధ్రా ట్యాక్సీ పేరుతో 2




- పర్యాటకులకు ప్రత్యేక యాప్ అందుబాటులోకి....
- అందుబాటు ధరల్లో సురక్షితమైన, సంతోషకరమైన విహారయాత్ర సేవలు
- పర్యాటకంలో జిల్లాను నెం.1గా నిలిపేందుకు ప్రత్యేక చొరవ
- ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా టీమ్ ఎన్టీర్ కృషి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

(మొదటిపేజీ తరువాయి)



# ఆంధ్రా ట్యాక్సీలో

## హాయిహాయిగా విహరిద్దాం..

ప్రత్యేక యాప్‌ను ఆవిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో రూపొందించిన ఆంధ్రా ట్యాక్సీ యాప్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగింది. ట్యాక్సీ, ఆటో యూనియన్ల ప్రతినిధులు, డ్రైవర్లు, పర్యాటక, రవాణా శాఖ అధికారులు తదితరులతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి విశేష కృషిచేస్తోందని.. జిల్లాలో ఆధ్యాత్మిక, పర్యావరణ, చారిత్రక పర్యాటక అభివృద్ధికి విస్తృత అవకాశాలున్నాయని.. ఈ నేపథ్యంలో పర్యాటకులకు అందుబాటు ధరల్లో సురక్షితమైన, సంతోషకరమైన విహారయాత్ర సేవలను ఈ ప్రత్యేక యాప్ ద్వారా అందించేందుకు కృషిచేస్తున్నామన్నారు. సౌకర్యవంతమైన ప్రయాణానికి సరైన ఎంపిక ఆంధ్రా ట్యాక్సీ అని.. ఇందులో ఎన్‌టీఆర్ టూరిజం వివరాలు, వ్యవసాయ డ్రోన్ సేవలు, రవాణా సేవలు, సమీప పోలీస్ స్టేషన్‌కు అనుసంధానమైన ఎస్‌వోఎస్ సేవలు తదితరాలు అందాబాటులో ఉంటాయన్నారు. మొబైల్ యాప్‌తో పాటు క్యూఆర్ కోడ్, వాట్సాప్, వెబ్‌సైట్ ద్వారా కూడా ఆటో, ట్యాక్సీ తదితర సేవలను బుకింగ్ చేసుకునే వీలుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

**అందుబాటులో టూరిజం ప్యాకేజీలు**

ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి ఒక రోజు, రెండు రోజులు, మూడు రోజులు, నాలుగు రోజుల పర్యాటక ప్యాకేజీలను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఒకరోజు ప్యాకేజీలో శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం, బెరం పార్కు, కొండపల్లి కోట, పవిత్రసంగమం (ఫెర్రీ ఘాట్), భవానీ ఐలాండ్, బాపూ మ్యూజియం, గాంధీ హిల్ ఉంటాయన్నారు. ఇదేవిధంగా మిగిలిన ప్యాకేజీల పూర్తి వివరాలు యాప్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. పర్యాటకులకు సేవలందించేందుకు ఇప్పటికే ఔత్సాహిక యువతీయువకులకు గైడ్లుగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ వేదికగా అత్యంత సురక్షితమైన ఈ యాప్‌ను పర్యాటకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**పర్యాటక రాయబారులు మీరు..**

ఆటో, ట్యాక్సీలను నడిపే మీరు జిల్లా పర్యాటక రాయబారులని.. మీరు అందించే సేవలు పర్యాటకులకు మధురానుభూతులు మిగిల్చేలా ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. మీ ఆతిథ్యం ఆధారంగానే విజయవాడతో పాటు జిల్లాకు కీర్తిప్రతిష్టలు పెరుగుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. యాప్ సేవలను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, పర్యాటకుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకునేందుకు కూడా వీలుకల్పించామన్నారు. ఉత్తమ సేవలు అందించిన వారిని సముచిత రీతిలో సత్కరించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**యాప్‌లో రైడ్ బుకింగ్‌తో ప్రయాణించిన కలెక్టర్**

ఆంధ్రా ట్యాక్సీ యాప్ ఆవిష్కరణ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మొబైల్ యాప్ ద్వారా ట్యాక్సీ, ఆటో రైడ్‌లను బుక్ చేసుకొని బెంజ్ సర్కిల్ వరకు ప్రయాణించారు. యాప్ ద్వారా అందుతున్న సేవలను ప్రత్యక్షంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, ఇన్‌ఛార్జ్ ఆర్‌టీవో కె.వెంకటేశ్వరరావు, విజయవాడ ట్యాక్సీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.సాయిప్రసాద్, కోర్ కమిటీ సభ్యులు వి.బాబూరావు, రాష్ట్ర ఆటో ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం. ఆదిబాబు, ట్యాక్సీ, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# సీల్ పడితే దేవుడొచ్చినా ఆపేదేలే...

(మొదటిపేజీ తరువాయి)

కిరాణా దుకాణాలు నడుపుతున్నారు, కానీ లోపల మద్యం అమ్ముతున్నారు. సొంత ఇళ్లలోనే పెద్ద పెద్ద ఫ్రిజ్‌లు ఏర్పాటు చేసుకుని బీరు అమ్ముతున్నారు. వైన్ షాపుల యజమానులు ఆటోల ద్వారా బాటిల్‌కు సిండికేట్ సీల్ వేసి పెద్ద మొత్తంలో మద్యం సరఫరా చేస్తున్నారు. వారికి కేటాయించిన గ్రామాలకు ఆటోల ద్వారా నిత్యం పంపి అమ్ముతున్నారు. ఆ ఆటోలలో మద్యం బాటిళ్లను ఆపేందుకు ఏ అధికారి ప్రయత్నం కూడా చేయడం లేదు. స్థానిక సంబంధిత అధికారుల నుంచి పూర్తి సహకారం ఉన్నట్లుగా కనిపిస్తోంది. బెల్టు షాపుల కారణంగా ప్రతి గ్రామంలోనూ మద్యం యథేచ్ఛగా ప్రవహిస్తోంది. మద్యం తాగిన తర్వాత చాలా మంది ఇళ్ల మధ్య తగాదాలు పెట్టుకుని అర్ధరాత్రి వరకు రకరకాల ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వైన్ షాపు నిర్వాహకులు క్వార్టర్ 10, బీరు బాటిల్ రూ.20, ఫుల్ బాటిల్ రూ.80 పెంచి బెల్టు షాపులకు మద్యం అమ్ముతున్నారు. ఎక్సైజ్ శాఖ నిబంధనలను ధిక్కరించి వైన్ షాపు నిర్వాహకులు ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరకు బెల్టు షాపులకు మద్యం అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మద్యం ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, బెల్టు షాపులు మరో రూ.20 పెంచి వినియోగదారులకు అమ్ముతున్నారు. సంఖ్యాపరంగా పెరుగుతున్న బెల్టు షాపుల నిర్వాహకులు తమకు నచ్చిన విధంగా ధరను నిర్ణయించి, క్వార్టర్‌కు రూ.30, సగం రూ.60, ఫుల్‌కు రూ.120, బీరుకు రూ.50 వసూలు చేస్తున్నారు. వైన్ షాపులో లభించే ప్రతి బ్రాండ్ మద్యం బెల్టు షాపుల్లో



అందుబాటులో ఉండటం గమనార్హం. ప్రతి గ్రామంలో బెల్టు షాపులు ఎందుకు తెరుచుకుంటున్నాయో అర్థం కాని పరిస్థితి. అధిక ధరలు వసూలు చేయడమే కాకుండా, ఖాతా పుస్తకం ఉంచుకుని వడ్డీ కూడా వసూలు చేస్తున్నారని, దీనివల్ల చాలా మంది బెల్టు షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు ఖాళీ చేసుకుంటున్నారని వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేస్తున్నారు. గ్రామస్తులు తాగి అప్పుల పాలవుతున్నారు. ఇప్పుడు కూడా, గ్రామాల్లోని బెల్టు షాపులను మూసివేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయి ఉన్నతాధికారులు డిమాండ్ చేస్తున్నారు.

# తీరప్రాంత అభివృద్ధి అవకాశాలు యువతకు అందిస్తాం

**రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర**

**తిరుపతి శ్రీనివాసరావు ఫోటోతో పోస్టల్ శాఖ ముద్రించిన పోస్టల్ స్టాంపు ఆవిష్కరణ**

**ప్రముఖులకు సేవా రత్న పురస్కారాలు**



(మొదటిపేజీ తరువాయి)

వ్యాపారవేత్త తిరుపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీఎస్ఆర్ గ్రూప్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తిరుపతి శ్రీనివాసరావు ఫోటోతో పోస్టల్ శాఖ ముద్రించిన పోస్టల్ స్టాంపును పోస్టల్ శాఖ జిల్లా అధికారుల సమక్షంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి రవీంద్ర మాట్లాడుతూ తిరుపతి శ్రీనివాసరావు సమాజానికి చేస్తున్న సేవలు అభినంద నీయం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కీలకమైన పులిగడ్డ – పెనుమూడి బ్రిడ్జి, ఉల్లిపాలెం – భవానీపురం బ్రిడ్జి నిర్మించి దివిసీమ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఉల్లిపాలెం – భవానీపురం ప్రధాన రహదారి కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి జిల్లా కేంద్రాన్ని కోడూరు ప్రజలకు చేరువ చేస్తామన్నారు. మచిలీపట్నం పోర్ట్ నిర్మాణం అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో అవనిగడ్డ, మచిలీపట్నం నియోజకవర్గాలను అనుసంధానం చేసి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుతో కలిసి, తీరప్రాంత అభివృద్ధికి కృషి చేసి యువతకు విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిస్తామని తెలిపారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ సమాజంలో పేదవారిని ఆదుకోవాలని ఏసుక్రీస్తు బోధన అనుసరించి సమాజానికి సేవ చేస్తున్న తిరుపతి శ్రీనివాస రావు అభినందనీయులు అన్నారు. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు మాట్లాడుతూ ఏసు క్రీస్తును నమ్మి ఉన్నత స్థాయికి ఎదిగిన తిరుపతి శ్రీనివాసరావు స్ఫూర్తి ప్రదాత అన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలని ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని అనుసరిస్తే సమాజంలో శాంతి సామరస్యం వర్ధిల్లుతాయన్నారు. ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని వివిధ పార్టీల నాయకులు, నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

**వెంకట్రామ్‌కు సేవా రత్న అవార్డు**



క్రిస్మస్ సందర్భంగా తిరుపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీఎస్ఆర్ గ్రూప్ క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకొని వివిధ రంగాల ప్రముఖులకు సేవా రత్న అవార్డులు అందచేశారు. గ్రామీణ యువజన వికాస సమితి ద్వారా సమాజా నికి సేవలు అందిస్తూ, వేసవిలో తీరగ్రామ ప్రజలకు త్రాగునీరు సరఫరా చేయటమే కాకుండా, ఇటీవల కృష్ణానదికి భారీ వరదలు వచ్చిన సమయం లో విస్తృత పర్యటనతో ప్రజలకు అండగా నిలిచిన నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్‌కు తిరుపతి శ్రీనివాసరావు టీఎస్ఆర్ గ్రూప్ సేవారత్న అవార్డు అందచే శారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డకు చెం దిన ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ ముఖ్య అతిథి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ చేతులమీదుగా టీఎస్ఆర్ గ్రూప్ సేవారత్న అవార్డు అందుకున్నారు. వేదికపై విభిన్న రంగాలలో సేవలు అందిస్తున్న ప్రముఖులకు అవార్డులు అందచేశారు.



# భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ 101వ జయంతి



**నాగాయలంక డిసెంబర్ 25 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలో మెయిన్ సెంటర్లో గల మోహన్ స్టూడియో వద్ద భారతరత్న భారత దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 101వ జన్మదినం పురస్కరించుకొని నాగాయలంక మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించి నారు. ముందుగా కార్యక్రమంలో భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి క్రిష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి తుంగల మురళీకృష్ణ పూలమాల అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు చెన్నగిరి లతా మోహన్ మాట్లాడుతూ ఆనాడు ఎటువంటి మచ్చలేని నాయకుడిగా భవిష్యత్ తరాల వారికి ప్రజలకు ఉపయోగకరమైన అనేక రకాలైన పరీక్షలు నిర్వహించి ఎవరికి చెప్పకుండా, తెలవకుండా త్రిమూర్తులు( బ్రహ్మ. విష్ణు. మహేశ్వరుడు) లాగా జార్జి పెరెన్నండేజ్ (రక్షణ శాఖ మంత్రి) అబ్దుల్ కలాం ఆజాద్ ( భారత రాష్ట్రపతి )మరియు అటల్ బిహారీ వాజ్ పేయి( భారతదేశ ప్రధానమంత్రి) బ్రహ్మచర్యము గా ఉండి ముగ్గురు కలిసి ఆలోచించి, మూడో కంటికి తెలియకుండా దేశ భద్రత విషయమై ప్రజలకు రక్షణ విషయమై శక్తివంతమైన అనుబాంబులు తయారు చేయు విధానము మూడో కంటి కూడా తెలియకుండా పరీక్షలు చేయించి సత్ఫలితాలను కూడ గట్టి దేశ రక్షణ కోసం బావి తరాల ప్రజల భద్రత కోసం అనేక రకాలైన సంస్కరణలు తీసుకొచ్చి నటువంటి మహానుభావుడని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాగాయలంక మండల పార్టీ అధ్యక్షుడు గుడివాక శివాజీ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి తుంగల మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి దొండపాటి శ్రీనివాసరావు, చెన్నగిరి లతా మోహన్ బండ్రెడ్డి బాలకృష్ణ (బోసు) తలసిల రాంబాబు చిర్రావూరి మోహన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రేమాల బాబురావు సబ్బినేని.అనిల్ కుమార్ అభిమానులు, విస్సంశెట్టి మురళి, వేకనూరు నాగరాజు, కూటమి నాయకులు పాల్గొని వాజ్పేయి జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేసి అనంతరం భారతరత్న భారతదేశ మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి జన్మదినం సందర్భంగా పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అభిమానులకు పెద్దలకు పుట్టినరోజు సందర్భంగా మిఠాయిలు పంచి కార్యక్రమాన్ని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు గుడివాడ శివాజీ ముగించినారు.



## దేశ హితం కోరిన మహానాయకుడు అటల్ వాజ్‌పేయి

**పామర్రు మేజర్ న్యూస్ :** పార్టీలు, ప్రభుత్వాలు కాలక్రమేణా మారుతుంటాయని, అయితే దేశం మాత్రం వాటన్నిటికీ అతీతంగా ఎల్లప్పుడూ ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించిన మహానాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి అని భారతీయ జనతా పార్టీ పామర్రు మండల అధ్యక్షులు ముదునూరు శివకృష్ణ పేర్కొన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 101వ జయంతిని పురస్కరించుకొని పామర్రు లో మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. తొలుత వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భారతదేశానికి సుపరిపాలనను అందించి, అసమానమైన దేశభక్తితో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి వాజ్‌పేయి అని పేర్కొన్నారు. రాజకీయ విలువలు, మత సామరస్యం, దేశాభివృద్ధి పట్ల వాజ్ పేయి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బడే కేశవరావు, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కమల కుమారి, ఉండ్రపూడి శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యుడు యార్లగడ్డ రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజపేయి జయంతి వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివంగత దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, గురువారం స్థానిక మోహన్ స్టూడియో ఎదురుగా ఉన్న బీజేపీ జండా స్తంభం వద్ద ఏర్పాటు చేసిన వాజపేయి చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో పలువురు నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సుపరిపాలన సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన దేశానికి చేసిన సమగ్ర అభివృద్ధి, పలు అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దేశు జగన్ మోహన్ రావు, చిరువోలు బుచ్చిరాజు, చన్నగిరి సీతారామాంజనేయులు, గుడిసేవ విష్ణు ప్రసాద్ తుంగల మురళి, సోబిల ఏడుకొండలు, మునగాల బాలకృష్ణారావు, చెన్నగిరి ఆంజనేయులు, తుంగల వెంకటగిరి, భూపతి సుబ్రమణ్యం(వాజపేయి), బచ్చు శ్రీరామ్ మూర్తి, నరసింహారావు లతోపాటు పలువురు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.



## దేశానికీ అంకితమైన నాయకుడు వాజపేయి

**పెడన, మేజర్ న్యూస్ :** భారతదేశానికి తన పూర్తి జీవితాన్ని అంకితం చేసిన ఏకైక వ్యక్తి అటల్ బిహారీ వాజ్పేయి అని మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ భీముని అనంతలక్ష్మి అన్నారు. ఈ మేరకు అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి కార్యక్రమం ఘనంగా మార్కెట్ యార్డ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాజ్పేయి దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు. రాజకీయాల్లో విలువలు నైతికత దేశభక్తిని నిలబెట్టిన మహానేతగా కొని యాడారు. రైతులు గ్రామీణ అభివృద్ధి దేశ సమగ్ర అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ప్రతి యువకుడు ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అట్లూరి శ్రీను, మట్టా శివ పావని, భీమయ్య, ఎం.డి. ఖలీల్ బాషా, లక్ష్మీ, అంజలి పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## భీష్మ పితామహుడు అటల్ బిహారీ వాజ్ పేయి



**కోడూరు మేజర్ న్యూస్ :** భారత రాజకీయాల్లో భీష్మ పితామహుడు అటల్ బిహారి వాజ్ పేయి అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరువోలు బుజ్జి రాజా అన్నారు గురువారం కోడూరు ప్రధాన సెంటర్లో మండల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి జనసేన, బీజేపీ నాయకులు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

## సంఘం సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ

**విసన్నపేట మేజర్ న్యూస్ :** మహిళా సంఘం ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా మండల పరిధి లోని తాతకుంట్ల ఆర్. సి. ఎం చర్చిలో ఆటల పోటీలు లెమన్ స్పూన్ కొవ్వొత్తులు బెలూన్స్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో తాతకుంట్ల గ్రామంలో నిర్వహించిన కొవ్వొత్తులు వెలిగించే పోటీల్లో మొదటి బహుమతి గద్దల రాము, సుమలత, లెమన్ స్పూన్ మొదటి బహుమతి రజిని, వెన్నెల రాణి గెలుపొందారు, వీరికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞానరత్నం, రైతు సంఘం నాయకులు గద్దల రామకృష్ణ, తాతకుంట్ల ఆర్.సి.యం చర్చి పాస్టర్ మారిహో, ఫాదర్ సూరమ్మ ప్రభాకర్ రావు, నిర్మల బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ వ్యవసాయ కార్మిక సంఘ సిఐటియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్‌లో కెయూ ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉయ్యూరు ఏజీ అండ్ ఎస్జీఎస్ కళాశాల లో రెండు రోజులపాటు నిర్వహించిన కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల బాలుర బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం సాయంత్రం ముగిశాయి. ఉత్కంఠభరితంగా జరిగిన పోటీల్లో కృష్ణా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రాంజీ విజేతలను అభినందిస్తూ భవిష్యత్ లో మరింత ఉత్సాహంతో క్రీడల్లో రాణించాలని అభిలషించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా ఆర్ విజయ కుమారి, కళాశాల పిడి డా.పి గోపిలు విద్యార్థులను అభినందించారు.

## అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

### కట్టుబట్టలతో మిగిలిన తల్లీ కుమార్తెలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు దగ్ధమైన సంఘటన చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామానగరంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. రామానగరం తోటవారి బజారులో బడ్డీకొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న వెలగం అనూరాధకు చెందిన తాటాకు ఇంట్లో ఒక్కసారిగా మంటలులేచాయి. స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించి మంటలను అదుపుచేసే ప్రయత్నం చేశారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా ప్రదేశానికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పివేశారు. ప్రమాదంలో వస్తుసామాగ్రి కాలిపోవటంతో కట్టుబట్టలతో మిగిలారు. భర్త లేకపోవటంతో బడ్డీకొట్టు నడుపుకుంటూ ఉదయం టిఫిన్ అమ్ముకుని జీవనం సాగిస్తున్న అనూరాధకు పెద్దకుమార్తె తల్లికి చేదోడువాదోడుగా ఇంటిదగ్గరే ఉంటుండగా, చిన్నకుమార్తె ఇంటర్ చదువుతోంది. ఫీజుకోసం వారాల వారి దగ్గర అప్పుతీసుకున్న రూ. 15వేలు కూడా మంటల్లో కాలిపోలు ఎనట్లు బాధితులు చెప్పారు.

## మచిలీపట్నంలో వాజ్పేయి 101వ జయంతి వేడుకలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి 101వ జయంతి వేడుకలు మచిలీపట్నం స్థానిక హౌసింగ్ బోర్డ్ రింగ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన అటల్ బీహార్ వాజ్పేయి విగ్రహానికి పూలమాలవేసి, చిలకలపూడి పాండురంగ హై స్కూల్ సెంటర్‌లోని బీజేపీ స్తూపం వద్ద వాజ్‌పేయి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలదండలు వేసి, దేశానికి ఆయన చేసిన అపూర్వ సేవలను నేతలు స్మరించుకున్నారు. నేషనల్ హైవే గ్రామీణ సడక్ యోజన పేద ప్రజలు ఉన్నతికి అనేక సంక్షేమ పథకాలు దేశ సంరక్షణకు అను ఆయుధాలు సమకూర్చటంలో వారు ప్రత్యేక దృష్టి ప్రపంచలో భారతదేశాన్ని ఉన్నత స్థానానికి తీసుకెళ్లిన మహనీయుడు వాజ్పేయి అని వర్తలు కొనియాడారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావు, అసెంబ్లీ కన్వీనర్ సోడిశెట్టి బాలాజీ, తోట రంగనాథ్, చలమల శెట్టి రామకృష్ణ, పుప్పాల రాము మండల అధ్యక్షులు పుప్పాల హరి,నాగలింగం అయోధ్య రామయ్య సూరిశెట్టి హరికృష్ణ వేములపల్లి వెంకటరమణ, పద్మజా, అభినందన. సలాది రామకృష్ణ. సైకం భాస్కరరావు బొమ్మిడి నారాయణస్వామి నారగనేని పులి యక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# యేసు క్రీస్తు జీవితం మానవాళికి ఆదర్శనీయం



## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు
## క్రీస్తు మార్గాన్ని స్మరిస్తూ ఘనంగా క్రిస్మస్ వేడుకలు ప్రారంభం

**మైలవరం, మేజర్ న్యూస్ :** ప్రపంచ మానవాళికి యేసుక్రీస్తు జీవితం ఆదర్శమని, యేసుక్రీస్తు బోధనల సారాంశాన్ని జనులంతా గ్రహించాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరం పట్టణంలోని ఆర్.సి.ఎం చర్చిలో క్రిస్మస్ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా క్రైస్తవ సోదర సోదరీమణులకు, దైవజనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ సర్వ మానవాళి శ్రేయస్సు కోసం యేసు క్రీస్తు తనను తాను తగ్గించుకొని పశువుల పాకలో జన్మించారని తెలిపారు. ప్రేమ, క్షమ, త్యాగం వంటి విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. తనను తాను తగ్గించుకున్న వారే హెచ్చించబడతారని యేసు క్రీస్తు వివరించిన బోధనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. లోక రక్షకుని జన్మదినాన్ని యావత్తు ప్రపంచం భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకుంటారని తెలిపారు. అనంతరం క్రిస్మస్ కేకు ని కట్ చేసి పంచుకున్నారు. ఆర్.సి.యం విచారణ గురువు అనిల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ దావీదు పట్టణమందు రక్షకుడు ఏసు మన కొరకు పుట్టి ఉన్నాడని ఈ లోకంలో శాంతిని ప్రేమను పంచుటకు పరలోకాన్ని వీడి భూలోకానికి కన్యా, గర్భము ద్వారా ఈ లోకానికి వచ్చాడని తెలిపారు. ఫాదర్ జయరాజు ఫాదర్ బాల బలి పూజా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మైలవరం పట్టణంలోని ఆర్ సి ఎం చర్చి క్రిస్మస్ పండుగ సంబరాలతో కొత్త వెలుగు సంచరించుకుంది పట్టణంలోని ప్రధాన చర్చిలన్నీ రంగురంగుల విద్యుత్ దీపాలు నక్షత్రాల అలంకరణతో ముస్తాబయ్యాయి. ఈ కార్యక్రమంలో మైలవరం ఆర్.సి.యం చర్చి పరిధిలోని 16 సంఘాల విశ్వాసులు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా చర్చిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రేస్ మినిస్ట్రీస్ పాస్టర్ మొగులూరీ ఎలీషా ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథులుగా జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ), సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుప్రభు అందరి దేవుడని, ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండగ క్రిస్టమస్ అని తెలిపారు. సర్వజనుల పాపాలను హరించి, సన్మార్గంలో పైయనించే విధంగా ఏసుప్రభు బోధనలు చేశారని, ఆయన కారణజన్ముడని కొనియాడారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బాలలు ప్రదర్శించిన ఏసు పుట్టుక నాటకం విశేషంగా కట్టుకుంది. అతిధులు గ్రేస్ మినిస్ట్రీస్ పాస్టర్ ఎలిషాను సన్మానించారు. అతిధులను సన్మానించి మెమటోలు అందజేశారు గ్రేస్ మినిస్ట్రీస్ చర్చ్ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్, జనసేన కొండపల్లి మున్సిపాలి అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్, కేతనకొండ టీడీపీ నాయకులు కొమ్మూరు గోపాల్ రావు,పత్రీ చలపాతీ, హైదర్,జనసేన నాయకులు వెంకట స్వామి అబ్రహం, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## మైలవరంలోని ప్రతి చర్చిలకు క్రిస్మస్ కేకులు అందజేసిన లంక లితీష్



**మైలవరం మేజర్ న్యూస్ :** మైలవరంలో క్రిస్టియన్లంతా ఎంతో ఘనంగా జరుపుకునే క్రిస్మస్ సందర్భంగా మైలవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ మైలవరం తెలుగుదేశం పార్టీ నాయకులుతో కలిసి మైలవరంలోని ప్రతి చర్చి పాస్టర్లకు కేకులు అందజేశారు. ఈ సందర్భంగా క్రిస్టియన్లు ఎంతో ఘనంగా జరుపుకునే క్రిస్మస్ సందర్భంగా మైలవరంలోని చర్చి పాస్టర్లకు ప్రతి సంవత్సరం ఈ విధంగా కేకులు అందజేస్తున్నందుకు గాను పాస్టర్లు, సంఘస్తులు లంక లితీష్కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు యువత పాల్గొన్నారు.



## అంబాపురం సిఎస్ఐ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామం సి ఎస్ ఐ దేవాలయంలో ఉదయం 3 గంటల నుండి క్రిస్మస్ ఆరాధన మొదలు పెట్టారు. అంగరంగ వైభవంగా గుడి ప్రాంగణం చుట్టూ విద్యుత్ కాంతులు అందరిని ఆకట్టుకున్నాయి. యువకులు క్రీస్తు జననం గురించి పశువుల పాకలను వేయటం చూపరులను కనువిందు చేసింది. వేగు జమున 3:00 నుండి ప్రారంభమైన మొదటి ఆరాధనలో పాటలతో, వాయిద్యాలతో ఘనంగా నిర్వహించారు. అంబాపురం రెవ. చిలువూరి జయరాజు డీనరీ చైర్మన్ వాక్యం బోధిస్తూ



యేసు క్రీస్తు మార్గనిర్దేశత్వ వెలుగు ఇశ్రాయేలు ఉత్తర రాజ్యం అష్షూరు చెరలో అవమానం వేదన చీకటిలో మగ్గిపోతున్న సమయంలో దేవుడు తన ప్రవక్త అయిన యెషయా ద్వారా పలికిన ప్రవచనం యెషయా గ్రంథము 9 : 6 ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజముమీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును అని ఇశ్రాయేలు ఉత్తర రాజ్యం అష్షూరు చెర నుండి మాత్రమే కాదు ప్రపంచ మానవాళి అంతటి నుంచి యేసు క్రీస్తు ద్వారా అవమానం, వేదనా, చీకటి లో నుండి విడుదల చేసి వెలుగుతో నింపడా నికి యేసు క్రీస్తు ఈ లోకానికి ఏతెంచాడు ఇదే క్రిస్మస్ అని వివరించారు. ప్రార్థన అనంతరం కేకును కట్ చేసిన తర్వాత సి ఎస్ ఐ కమిటీ వారు వచ్చిన వారందరికీ అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, సంఘస్తులు, యువకులు, అత్యధికంగా పాల్గొన్నారు.





## క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని అన్ని చర్చిలకు కేకుల పంపిణీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పునస్కరించుకొని జి కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నీ చర్చిలకు కేకులు పంపిణీ బుధవారం సాయంత్రం, క్రిస్మస్ పర్వదినం సందర్భంగా, చర్చిలకు కేకులు పంపిణీ చేసిన జి కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ ఈ క్రిస్మస్ పండగను క్రిస్టియన్స్ అంతా కుటుంబ సభ్యులతో కలిసి అందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరుకున్నారు. అనంతరం పాస్టర్స్ ప్రత్యేక ప్రార్థనలు, చేశారు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మైలవరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని దేవుని కృప ఆయన కుటుంబ సభ్యుల మీద ఉండాలని, ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమంలో పజ్జూరు విజయ్ కుమార్, (జి.కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు) పజ్జూరు శ్రీనివాసరావు, (మీసేవ) బడుగు బుజ్జి బాబు, (గ్రామ సెక్రెటరీ) పటా పంచుల నరసింహారావు, కందుల శివ కుమార్, బేతపూడి ఏసు బాబు, పజ్జూరు శివాజీ, పజ్జూరు దినేష్ పాల్గొన్నారు.

## సంచారజాతుల పిల్లలతో కలిసి క్రిస్మస్ వేడుకలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి కరెంటు ఆఫీసు సమీపంలో గుడారాల్లో నివసిస్తున్న సం చార జా తులకు చెందిన కుటుం బాల చిన్నారులతో కలిసి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. శాంతాక్లాజ్ టోపీలను చిన్నారులను అందించి వారితో కలిసి కేక్ కట్చేశారు.

## ఘనంగా క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాలలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పర్వదిన వేడుకలను క్రైస్తవ భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా కన్నులు పండువగ జరుపుకున్నారు. గురువారం తెల్లవారుజామున క్రైస్తవ సోదరులు చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనల లో పాల్గొన్నారు. ఏసు క్రీస్తు జన్మదిన ము ప్రపంచ మానవాళికి శుభసూచకమని ఆయన చూపిన ప్రేమ,దయ, క్షమాగుణం, ప్రతిఒక్కరూ అనుసరించాలన్నారు. క్రీస్తు బోధనలు, సూచనలను సందేశాలను తూచా తప్పకుండా పాటించి సమాజానికి సేవ చేయాలన్నారు. జి కొండూరులోని సీ ఎస్ఐ పరిశుద్ధ మార్కు దేవాలయంలో సంఘ కాపరి ఎం జాన్ కోటేశ్వరావు, స్థానిక ఆర్సీఎం చర్చి ఫాదర్ మేడేపల్లి తామస్ క్రీస్తు బోధనలను భక్తులకు వివరించారు ఈ సందర్భంగా వెలగలేరు, గంగినేని చెవుటూరు కౌలూరు విద్యానగరం తదితర గ్రామాల్లో ఉన్న చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఆయా చోట్ల కేకులను కట్ చేశారు. క్రిస్మస్ పర్వదిన సందర్భంగా హిందూ, ముస్లింలు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సందర్భంగా చర్చిలను లను రంగురంగుల విద్యుత్ అలంకరణలతో అలంకరించినారు.

# శాంతి, కరుణ, ప్రేమ క్రిస్మస్ సందేశం

## మచిలీపట్నంలో పలు ప్రాంతాల్లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శాంతి, కరుణ, ప్రేమల కలబోత క్రిస్మస్ పండుగ అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని పలు ప్రాంతాల్లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. నోబెల్ కాలనీలోని నోబెల్ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ సమీపంలోని హైని చర్చిలో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గుప్తా సెంటర్లో మల్కాపట్నం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొని కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. శాంతి సహనం మాత్రమే మానవ జీవితానికి అసలైన మార్గమని క్రీస్తు బోధనల సారాంశమన్నారు. క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న పాల్గొన్నారు. ఆ యేసు ప్రభువు యొక్క ఆశీస్సులు కూటమి ప్రభుత్వంపై ఎల్లప్పుడూ ఉండాలని, రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబాప్రసాద్, నగర అధ్యక్షుడు లోగిసేట్టి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## చర్చిలలో కేకులు పంపిణీ చేసిన తెలుగుదేశం నాయకులు



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్:** పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సూచన మేరకు తోట్లవల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్ పంపిన క్రిస్టమస్ కేకులను చాగంటిపాడు గ్రామములోని పలు చర్చిలలో స్థానిక నాయకులు పంపిణీ చేసారు. స్థానిక నాయకులు మట్టా అమృత బాబు, కళ్ళెం వంశీరెడ్డి, కళ్ళెం కోటిరెడ్డి, మర్రెడ్డి చంద్రశేఖరరెడ్డి, శివరాం యూత్ సభ్యులు పాల్గొని కేకులను పంపిణీ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## క్రిస్మస్ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ఆరాధనలు



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని గ్రామాలలో గల చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని పమిడిముక్కల, మేడూరు, లంకపల్లి, కృష్ణాపురం, వీరంకిలాకు, మంటాడ, తాడంకి తదితర గ్రామాల్లో చర్చిలు విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినాన ప్రత్యేకంగా ఆయా చర్చిలలో కేకులను కట్ చేసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## క్రిస్మస్ కేకులు అందజేసిన టీడీపీ నేత లంక నాగేశ్వరరావు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లంక నాగేశ్వరరావు కేకులను పంపిణీ చేశారు. గ్రామంలోని 19 చర్చిలలో కేకుల్ని స్వయంగా అందజేసి, క్రైస్తవులకు యేసుక్రీస్తు జన్మదిన వేడుకల సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసుక్రీస్తు ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## సేవారత్న అవార్డు అందుకున్న ఐవీఎం ప్రెసిడెంట్ డా.వేములపల్లి సురేష్



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** సుదీర్ఘకాలంగా పేదల సేవలో తరిస్తున్న చల్లపల్లి మండలం పురిటిగడ్డకు చెందిన ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ సేవారత్న అవార్డు అందుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా కోడూరులో గురువారం రాత్రి ప్రముఖ వ్యాపారవేత్త తిరుపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన టీఎస్ఆర్ గ్రూప్ క్రిస్మస్ వేడుకల సందర్భంగా ముఖ్య అతిథి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ చేతులమీదుగా వేములపల్లి సురేష్ టీఎస్ఆర్ గ్రూప్ సేవారత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ సేవలను మంత్రి కొల్లు రవీంద్ర అభినందించారు.

# యేసుక్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలి





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** యేసు క్రీస్తు చూపించిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు అన్నారు. గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ కార్యాలయంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ యేసుక్రీస్తు తన బోధనల ద్వారా సమాజానికి చెప్పిన విధంగా ప్రతి ఒక్కరూ ప్రేమ, దయ, కరుణ, త్యాగం, సేవా గుణం వంటి వాటిని అలవర్చుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్ గాలం ప్రకాష్ పాల్ క్రీస్తు సందేశాన్ని అందించారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా 300 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, పోతన ఆంజనేయులు, పోతన నాగరాజు, బర్మా శ్రీనివాసరావు, మేకా శ్రీనివాసరావు, బొప్పన రమణ లతో పాటు పెద్ద సంఖ్యలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**నాగాయలంక డిసెంబర్ 25 మేజర్ న్యూస్ :** మండ లంలోని నాగాయలంక గ్రామంలో షిరిడి సాయిబాబా దేవస్థాన సమీపంలో ఒక్క పట్ల వారి పాలెం శివారు ఎన్టీఆర్ కాలనీకి చెందిన బందెల దిలీప్ ద్విచక్ర వాహనంపై వస్తుండగా సైకిల్ పై వెళ్తున్న బాలిక అడ్డు రావటం చేత ఒక్కసారిగా సడన్ గా బ్రేక్ వేశాడు. వాహనం పైన ఉన్న బందెల దిలీప్ ఒక్కసారిగా బైక్ అదుపు తప్పి రోడ్డు భాగంనకు గట్టిగా గుద్దుకొని తలపై భాగంలో, ఒంటిపైన గాయాలు తగిలి తీవ్ర రక్త స్రావం జరిగింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు స్థానికుల సహకారంతో హుటాహుటిన అవనిగడ్డ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అచట నుండి మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళుతుండగా మార్గమధ్యంలో మరణించినట్టు వైద్యులు ధృవీకరించారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపిక




**మైలవరం మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణకు మైలవరం గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో నిర్వహించిన వికసిత్ భారత్ కార్యక్రమం సందర్భంగా మైలవరంలోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులపాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఇస్లావత్ రుక్మిణి, బత్తుల విజయదుర్గ ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.సాంప్రదాయేతర రంగాల నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో గ్రీన్ టెక్నాలజీ ద్వారా పునరుత్పాదక శక్తిని పొందడంలోకి అందిన సామర్థ్యాన్ని విశ్లేషించి భారతదేశాన్ని శక్తి మయమైన పవన విద్యుత్ రంగంలో ప్రముఖ స్థానంలో ఒకటిగా మార్చే అంశం పై ప్రతిభ కనబరిచారు. గెలుపొందిన విద్యార్థినులకు ఎన్టీఆర్ జిల్లా నుండి జాతీయ సైన్స్ ఫెయిర్ కి రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్లో ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ ఎం వి కృష్ణారెడ్డి చేతుల మీదగా బహుమతులను అందించారు. విద్యార్థులను గైడ్ టీచర్ గా వ్యవహరించిన జె నాంచారమ్మ కు జిల్లా విద్యా శాఖ అధికారి ఎల్ చంద్రకళ, జిల్లా సైన్స్ అధికారి పిచ్చేశ్వరరావు అభినందించారు. ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు.

## కొల్లు రవీంద్రని, కొనకళ్ల నారాయణని, కొనకళ్ల బుల్లయ్యని మర్యాద పూర్వకంగా కలిసిన గోపు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన గోపు సత్య నారాయణ మర్యాద పూర్వకంగా గురువారం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రని, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుని కొనకళ్ళ బుల్లయ్యని తమ నివాసంలో కలిసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా వాళు నూతనంగా కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గోపు సత్యనారాయణకి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటుగా కృష్ణాజిల్లా తెలుగు రైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్, తాళ్లపాలెం పిసిసి చైర్మన్ గోపు నరేష్ మచిలీపట్నం నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు చిన్నం శేఖర్, అరిసెపల్లి ఇంచార్జ్ అమ్మిరెడ్డి శివయ్య, రుద్రవరం ఇంచార్జ్ గుమ్మడి అశ్విని,గోపు మహేష్ మచిలీపట్నం తెలుగు యువత జనరల్ సెక్రెటరీ కొండేటి సుబ్రహ్మణ్యం ఉన్నారు.

# మచిలీపట్నం కార్పొరేషన్‌లో ఎలక్ట్రీషన్లకు కాలనీ ఏర్పాటు చేయాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న మచిలీపట్నంలోని ఎలక్ట్రిషియన్స్ కోసం కాలనీ ఏర్పాటు చేసి అర్హులకు ఇళ్లస్థలా ఇవ్వాలని మచిలీపట్నం ఎలక్ట్రీషియన్స్ సర్వస్యత సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గురువారం మచిలీపట్నంలో రామానాయుడు పేటలోని రెస్టారెంట్‌లో జరిగిన నగర ఎలక్ట్రిషియన్ల సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణను స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర ను పార్లమెంట్ సభ్యులు బాల సౌరిని జనసేన ఇన్చార్జి బండి రామకృష్ణను కోరుతూ తీర్మానం చేశారు. నగర ఎలక్ట్రిషియన్ల సంఘ లీగల్ అడ్వైజర్‌గా సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి ఎలక్ట్రికల్స్ అధినేత మామిడి మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతోకాలంగా ఎలక్ట్రిషన్ల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు. అర్హులైన నిరుపేద ఎలక్ట్రిషన్లకు ఇళ్ల స్థలాలు కేటాయించి కాలనీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను మామిడి కృష్ణ కోరారు. ప్రభుత్వ రంగ ఎలక్ట్రిషన్లకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులు ఉచితంగా ఏర్పాటు చేయాలని కోరారు. సంఘ న్యాయ సలహాదారుడు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ, మారుతున్న టెక్నాలజీకి అనుకూలంగా యువ ఎలక్ట్రిషన్లు కంప్యూటర్ తో అనుసంధానమైన ఎలక్ట్రికల్ వైరింగ్ ను నేర్చుకోవాలని అన్నారు. వినియోగదారుల యొక్క నమ్మకాన్ని పెంచుకుంటూ వృత్తిలో నైపుణ్యం పెంచుకోవాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల జాబితాలో ఎలక్ట్రిషన్ కూడా చేర్చి కార్మిక శాఖ ఇస్తున్న అన్ని సదుపాయాలు వర్తింపజేయాలని బాలాజీ కోరారు. త్వరలో మచిలీపట్నం ఎలక్ట్రీషియన్ల నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని బాలాజీ అన్నారు. సీనియర్ ఎలక్ట్రీషియన్లు వెంకటేశ్వరరావు, మేకల వీర శివాజీ, మాదిరెడ్డి ఈశ్వర్, దుర్గాప్రసాద్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అపార్ అనుశక్తి కంపెనీ ఏరియా మేనేజర్ కిషోర్, పూర్వ సంఘ అధ్యక్షులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ ఘటనలో ఇల్లు కోల్పోయిన పెద కుటంబానికి వీర్నాల ఫౌండేషన్ సాయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బంటుమిల్లి గ్రామంలో జరిగిన షార్ట్ సర్క్యూట్ ఘటనలో కోటేశ్వరరావు కుటుంబం సర్వం కోల్పోయింది. దినసరి కూలీలైన వారికి ఇది తీరని నష్టం.ఈ విషయం తెలిసిన వెంటనే వీర్నాల ఫౌండేషన్ స్పందించి,తమ వంతు సాయం అందించడానికి ముందుకు వచ్చింది. గురువారం వీర్నాల ఫౌండేషన్ వారు వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించి10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించడం జరిగింది.ఈ సాయం వారికి ధైర్యం,భరోసాని ఇవ్వడమే మా లక్ష్యం అని తెలిపారు.ఇలాంటి కష్టకాలంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వీర్నాల ఫౌండేషన్ తెలిపారు.



## శబరిమలకు సైకిళ్లపై బయలు దేరిన భక్తులు

**విస్సన్నపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీ అయ్యప్ప జ్యోతి పీఠం స్వాములు సుధాబత్తుల శ్రీనివాసరావుస్వామి, మళ్ళికేశ్వరపు జగదీశ్ స్వామి, సుధాబత్తుల అవినాష్ స్వామి గురువారం విరుముళ్ళు కట్టుకొని శభరిమల సైకిల్లపై బయలు దేరినారు. వీరికి గురుస్వాములు కోసూరు ప్రసాద్ స్వామి. నెక్కలపు వెంకట కుటుంబరావు స్వామి. మాచిన అరవింద్ స్వామి. పీఠం స్వాములందరు ప్రత్యేక పూజలు చేసి వీరికి ఘనంగా వీడ్కోలు పలికారు.

# ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి నాలుగు ఆరో ప్లాంట్లు వితరణ చేసిన దివిస్ లేబరేటరీస్





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి నాలుగు ఆర్.ఓ. ప్లాంట్లను దివిస్ లేబరేటరీస్ హైదరాబాద్ వారు వితరణగా అందించి తమ గొప్ప మనసును చాటారు. ఔట్ పేషెంట్ బ్లాక్ వద్ద, డయాలసిస్ బ్లాక్ వద్ద, ఆర్థో, తల్లి పిల్లల బ్లాక్ వద్ద, ఐ సి యూ బ్లాక్ వద్ద ఈ నాలుగు ఆర్. వో. ప్లాంట్లను ఏర్పాటు చేశారు.గురువారం వీటిని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలత, దివీస్ ఫౌండేషన్ దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్ హైదరాబాద్, ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ తదితరులు ప్రారంభించడం జరిగింది. దివిస్ లేబరేటరీస్ వారి సహాయ సహకారములతో, సామాజిక సేవా కార్యక్రమాల క్రింద సి ఎస్ ఆర్ ఫండ్స్ ను వినియోగించి ఈ గొప్ప వితరణను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేశారు. ఈ ప్రాజెక్ట్ ఖరీదు సుమారు 36 లక్షల పైగా ఉన్నదన్నారు. ఈ ఆర్ వో ప్లాంటు ఆసుపత్రికి వచ్చే రోగులకు, సిబ్బందికి సందర్శకులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలత అన్నారు. దివిస్ లేబరేటరీ వారు చేసిన సాయం ఎనలేనిది అన్నారు. స్వచ్ఛమైన పరిశుభ్రమైన, మినరల్ వాటర్ ఉచితంగా ఆర్. వో.ప్లాంట్ ద్వారా హాస్పటల్లో సిబ్బందికి సందర్శకులకు రోగులకు స్వచ్ఛమైన మంచినీరు ఉచితంగా అందించడం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ దోరడ్ల హేమ ప్రకాష్, డాక్టర్ దిడ్ల ఆశాలత లు కొబ్బరికాయ కొట్టి ఓ. పి. బ్లాక్ వద్ద ఉన్న ఆర్. ఓ. ప్లాంట్ ను ప్రారంభించారు. మిగిలిన మూడు ప్లాంట్స్ ను, రోగులు, హాస్పిటల్ నర్సులు, నర్సింగ్ విద్యార్థులు తదితరులచే ప్రారంభించారు. మేరీ క్రిస్టమస్ సందర్భంగా కేక్ కట్ చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ దిడ్ల అశాలత మాట్లాడుతూ ఆర్వో ప్లాంట్ల యొక్క అవసరం, వాటి ఉపయోగం గూర్చి తెలియజేశారు. దివిస్ వారు అందించిన సహాయ సహకారాలకి కృతజ్ఞతలు తెలిపారు.హేమ ప్రకాష్ మాట్లాడుతూ దివీస్ ఫౌండేషన్ ఔదార్యానికి 2020 వ సంవత్సరము గుర్తు చేసుకున్నారు. కరోనా వైరస్ ఉధృతంగా వ్యాపిస్తున్న ఆ సమయంలో, దివిస్ వారు ఉదారత తో నాటి పేషంట్స్ ఉపయోగార్థమై నగరంలో కోటి రూపాయల విలువైన 100 ఆక్సిజన్ సిలిండర్‌లను ప్రభుత్వ సర్వజన ప్రభుత్వాసుపత్రికి అందించడం జరిగిందన్నారు. తన అభ్యర్థనను గౌరవించిన దివిస్ ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. సర్వజన ఆసుపత్రి డాక్టర్స్, స్టాఫ్, రోగులు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి విచ్చేసిన వారికి చక్కటి తేనీటి విందును ఆతిధ్యంగా అందించారు.

# కనకమేడల రవీంద్ర కుమార్‌కు పదవి దక్షిణభారతానికే గౌరవ ప్రతిష్టలు

**న్యాయ వ్యవస్థకు కనకమేడల సేవలకు గుర్తింపు**

**అదనపు సొలిసిటర్ జనరల్ కనకమేడల రవీంద్రకుమార్‌ను సత్కరించిన ఏపీ ఎన్జీజిఓ నాయకులు**



**విజయవాడ మేజర్ న్యూస్ :** నాలుగు దశాబ్దాల పాటు న్యాయవాద వృత్తిలో అంకిత భావంతో సేవలు అందించిన రాజ్యసభ మాజీ సభ్యులు కనకమేల రవీంద్ర కుమార్‌ను భారతదేశ న్యాయ వ్యవస్థలో అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమించటం అభినందనీయమని ఆయనకు పదవి లభించడం దక్షిణ భారతదేశానికే వన్నెతెచ్చిందని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. ఇటీవల అదనపు సొలిసిటర్ జనరల్ పదవికి ఎంపికైన రవీంద్ర కుమార్ ను గురువారం విజయవాడ ఎపి ఎన్జిజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ నేతృత్వంలో పలువురు నేతలు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ రవీంద్ర కుమార్ న్యాయవాద వృత్తికి అందించిన సేవలను కొనియాడారు. రవీంద్ర కుమార్ నియామకం కేవలం తెలుగు ప్రజలకు దక్కిన గౌరవంగా కాకుండా దక్షిణ భారతదేశానికి లభించిన గౌరవం అని పేర్కొన్నారు. న్యాయవాద వృత్తిలో ఎంతో అనుభవం కలిగిన ఇటువంటి అనుభవజ్ఞుల సేవలను వినియోగించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ నియామకం దేశ ప్రతిష్టను మరింత ఇనుపటింపు చేస్తుందన్నారు. దక్షిణ భారతదేశం నుంచి, అందునా ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఆ పదవిని అలరించిన అతి కొద్ది మందిలో కనకమేడల రవీంద్ర ఒకరన్నారు. లెజిస్లేటివ్, జ్యూడిషియల్‌లో వారికి ఉన్న అనుభవం ఆ పదవిని నిర్వహించటంలో మరింత వన్నె తెస్తుందన్నారు.

న్యూఢిల్లీలో ఆయన సేవలు న్యాయవ్యవస్థకు ఎంతో ఉపయోగకరమని, రాష్ట్రానికి కూడా మరింత ఖ్యాతి తెచ్చే విధంగా ఉంటుందని రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు భావిస్తున్నారన్నారు. రవీంద్రనాథ్ కు అభినందనలు తెలిపిన వారిలో రాష్ట్ర కోశాధికారి భారతీ ప్రసాద్, మాజీ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయుడు, పశ్చిమ కృష్ణా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి సత్యనారాయణ రెడ్డి, రమేష్, అనంతపురం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర రెడ్డి, చంద్రమోహన్, కమర్షియల్ టాక్స్ ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు బి. వెంకటేష్ బాబు, జిల్లా ఎన్జీవో నాయకులు ఎం.రాజబాబు, బి.సతీష్, డి విశ్వనాథ్, విజయవాడ నగర శాఖ నాయకులు సివిఆర్ ప్రసాద్, మధుసూదన్, సురేఖ తదితరులు ఉన్నారు.

# పారిశ్రామిక వాడలో సమస్యల పరిష్కారానికి చర్యలు



**గన్నవరం, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ :** మల్లవల్లి పారిశ్రామిక వాడలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పారిశ్రామికవేత్తలకు హామీ ఇచ్చారు. మల్లవల్లి నోటిఫైడ్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీసెస్ సొసైటీ కమిటీ(ఐలా)ని ఇటీవల నూతనంగా ఏర్పాటు చేశారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు బుధవారం రాత్రి విజయవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యార్లగడ్డను మర్యాదపూర్వకంగా కలిసి పారిశ్రామికవాడ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పారిశ్రామిక వాడలో విద్యుత్ అంతరాయాలను నివారించాలని, కొత్తగా పరిశ్రమల నిర్మాణానికి అనువుగా భూములు మెరక చేసేందుకు మట్టి లభ్యం కావడం లేదని, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరారు. పారిశ్రామికవేత్తలు ప్రస్థావించిన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ పారిశ్రామికవాడలో విద్యుత్ సరఫరా అంతరాయాలు నివారించి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ కేంద్రం మంజూరు అయిందని సత్వరమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఇతర సమస్యలను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గొట్టుముక్కల రవికుమార్, ఉపాధ్యక్షులు వంటిపల్లి వెంకట కిరణ్, కార్యదర్శి తాడపనేని మురళీధర్, కార్యదర్శి సంబంగి ఫణీంద్ర, కోశాధికారి వెచ్చ వంశీకృష్ణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# గన్నవరంలో నేటి నుంచి రీ-సర్వే ప్రారంభం



**గన్నవరం, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆంధ్రప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్టులో భాగంగా గన్నవరం మండలం, గన్నవరం గ్రామం పరిధిలో ఈ నెల 26 నుండి రీ-సర్వే కార్యక్రమం ప్రారంభం కానున్నదని గన్నవరం మండల తాసిల్దార్ తెలియజేసినారు. ఈ సందర్భంగా ఈ నెల 26న శుక్రవారం ఉదయం 11.00 గంటలకు గన్నవరం గ్రామం - మర్లపాలెం పాల కేంద్రంలో రీ-సర్వే నిర్వహణకు సంబంధించిన గ్రామ సభ ఏర్పాటు చేయబడినది. రీ-సర్వే నిర్వహణకు గాను రెండు సర్వే బృందాలు నియమించబడినవి. ఈ బృందాలు ఆధునిక పరికరాలు (రోవర్, కార్స్ నెట్‌వర్క్) సహాయంతో భూముల కొలతలు వేసి, హద్దులను ఖచ్చితంగా నిర్ణయించి రికార్డులు సిద్ధం చేయును. కావున ప్రతి రైతు తమకు సంబంధించిన భూమి దస్తావేజులు పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ కార్డు జిరాక్స్ తో సర్వే బృందాల వద్దకు హాజరై, తమ భూమి హద్దులు/గట్లు చూపించి సర్వే నిర్వహణకు సహకరించవలసిందిగా కోరడమైనది. కౌలు రైతులు ఈ సమాచారాన్ని సంబంధిత పట్టాదారు రైతులకు తెలియజేసి, వారి దస్తావేజులు సర్వే బృందాలకు అందే విధంగా చూడవలసిందిగా కోరుతున్నాము.

**రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలు**

మీ సమక్షంలోనే భూమి కొలతలు ఖచ్చితమైన విస్తీర్ణ నిర్ధారణ, డిజిటల్ మ్యాప్ తయారీ, నవీకరించబడిన పట్టాదారు పాసుపుస్తకం జారీ, ప్రతి భూమికి ఆధార్ తరహాలో ఒక విశిష్ట గుర్తింపు నంబర్, ప్రభుత్వం ద్వారా ఉచితంగా సర్వే హద్దురాళ్ల ఏర్పాటు చేయబడును. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రీ-సర్వే విజయవంతం చేయవలసిందిగా గన్నవరం మండల తహసీల్దార్ విజ్ఞప్తి చేయడమైనది.



## సుపరిపాలన దినోత్సవ సభకు తరలి వెళ్ళిన మండల వాసులు

**మొవ్వ మేజర్ న్యూస్ :** అమరావతిలో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవం బహిరంగ సభకు కేటాయించిన మూడు బస్సుల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గురువారం తరలి వెళ్లారు. డిప్యూటీ ఎంపీడీఓ లు త్రినాథ్ (మండల పరిషత్), ఎన్. శ్రీలక్ష్మి (సచివాలయాలు) ఆధ్వర్యంలో కాజ, పెదముత్తేవి, కూచిపూడి గ్రామాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఆధునిక భారత నిర్మాత దార్శనికుడు రాజనీతిజ్ఞుడు భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బీహార్ వాజ్.పాయి, 101వ జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బహిరంగ సభకు తరలి వెళ్లారు.

## సీఎంను కలిసిన ఎంపీ కేశినేని , ఎమ్మెల్యే గద్దె

○ గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు పై విజ్ఞప్తి

○ ఎంపీ కేశినేని శివనాథ్ ప్రతిపాదన పై సానుకూలంగా స్పందించిన సీఎం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** విజయవాడ సుస్థిర, ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరించి గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ చేయటం అత్యవసరమని సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సచివాలయంలో వీరివురు సీఎం చంద్రబాబును కలిసి ప్రతిపాదనలు అందజేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుపై సత్వరమే చర్యలు తీసుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. నగర పరిసరాల్లోని 75 గ్రామాలు విలీనమై గ్రేటర్ విజయవాడ కార్పొరేషన్ ఏర్పాటు జరిగితే పారిశ్రామిక కారిడార్లు, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్ హబ్‌లు, పర్యాటక పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం లభించి, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని, సమగ్ర నీటి సరఫరా, వరద నియంత్రణ చర్యలు సమర్థవంతంగా అమలు చేయటానికి అవకాశం వుంటుందని వివరించారు. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా-కృష్ణా జిల్లా మధ్య ఉన్న పరిపాలనా విభజన వల్ల పోలీస్, రవాణా, శాంతి భద్రతలు, విమానాశ్రయ పరిపాలన వంటి అంశాల్లో తలెత్తుతున్న ప్రోటో కాల్ ఇబ్బందులకు ఒక పరిష్కారం లభిస్తుందన్నారు. విజయవాడ నగర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఎంపీ కేశినేని శివనాథ్ చేసిన ప్రతిపాదన పై సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు.

## స్వచ్ఛ చల్లపల్లి సేవలో పాల్గొనటం ఎంతో గర్వకారణం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ చల్లపల్లి సేవా కార్యక్రమం 11 సంవత్సరాలుగా కొనసాగించటం స్ఫూర్తిదాయకమని ఒంగోలుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ పురుషోత్తం డాక్టర్ ఉదయిని దంపతులు అన్నారు. గురువారం 3693వ రోజు స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంలో కుమార్తె డాక్టర్ స్వాతి, అల్లుడు డాక్టర్ సందీప్ తో కలిసి పాల్గొన్నారు. స్వచ్ఛ కార్యకర్తలతో కలిసి స్వచ్ఛసేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వచ్ఛ చల్లపల్లి సేవలో పాల్గొనటం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. గ్రామ పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న ఆదర్శ దంపతులు డాక్టర్ డిఆర్కె.ప్రసాద్ డాక్టర్ పద్మావతిల నేతృ త్వంలో స్వచ్ఛ కార్యకర్తలు ప్రతిఫలాపేక్ష లేకుండా సేవలందించటం గొప్పవిషయమన్నారు. స్వచ్ఛ చల్లపల్లి గురించి అందరూ గొప్పగా మాట్లాడుకుంటుంటే ఎంతో గర్వంగా అనిపిస్తుందని తెలిపారు. రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు దొప్పలపూడి వెంకటేశ్వర్లు దంపతులు స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొని సేవలందించి వైద్యదంపతుల, కార్యకర్తల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారంతా కలిసి మొక్కలను నాటారు. స్వచ్ఛ చల్లపల్లి సాధన కోసం అభివృద్ధి, సుందరీకరణ పనులు చేస్తున్న మన కోసం మనం ట్రస్టుకు డాక్టర్ పురుషోత్తం- డాక్టర్ ఉదయిని దంపతులు లక్ష రూపాయల విరాళాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ చల్లపల్లి రథసారధులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు. గురువారం 35మంది స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొని సేవలందించారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999